# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 331 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 17-1-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.






# ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ బిజీ

- కేంద్రమంత్రులతో వరుస భేటీలు
- అటవీభూముల బదలాయింపుపై బూపేంద్రయాదవ్‌తో ప్రస్తావన
- తెలంగాణలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకి అవకాశాలు,

**న్యూఢిల్లీ,**
ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులు భూపేందర్ యాదవ్, కుమారస్వామితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రీజనల్ రింగ్ రోడ్, పర్యాటక శాఖకు సంబంధించి కొన్ని అటవీ భూముల నుంచి అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను..వారితో చర్చించారు. ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను వెంటనే క్లియర్ -మిగతా 2 లో



# డాకింగ్ ప్రక్రియ విజయవంతం

- డాకింగ్ స్టంట్‌లో సక్సెస్‌తో నాలుగో స్థానంలో ఇండియా
- 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా ప్లాన్
- 2040 నాటికి చంద్రమండలానికి మనుషలను పంపాలని యోచన

**హైదరాబాద్,**
ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు గురువారం అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇవాళ ఇస్రో -మిగతా 2 లో




# నటుడు సైఫ్ అలీ ఖాన్‌పై దాడి

- కత్తితో పొడిచిన దుండగుడు
- అనుమానాస్పద వ్యక్తి తచ్చాడుతుండగా అడ్డుకున్న సైఫ్
- తప్పించుకునే ప్రయత్నంలో కత్తితో దాడి
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు
- ప్రాణాపాయం లేదని ప్రకటించిన వైద్యులు

**ముంబై,**
బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై జరిగిన దాడి సంచలనంగా మారింది. గురువారం తెల్లవారుజామున ముంబైలోని తన ఇంటి వద్ద ఓ ఆగంతకుడు కత్తితో దాడి చేయడంతో అతడు తీవ్రంగా -మిగతా 2 లో

# లై డిటెక్టర్ పరీక్షలకు రేవంత్ రెడ్డి సిద్ధమా

- ఎసీబీ అడిగిన ప్రశ్నలనే తిప్పి తిప్పి అడిగారు
- తప్పు చేయలేదు..చేయబోను కూడా
- మరోమారు విచారణకు పిలిస్తే వస్తా
- ఇడి ఇచారణ అనంతరం మీడియాతో కేటీఆర్



**హైదరాబాద్,**
ఏసీబీ అధికారులు అడిగిన ప్రశ్నలనే.. తాజాగా ఈడీ అధికారులు తిప్పితిప్పి అడిగారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. దాదాపు 7గంటల పాటు ఈడీ విచారణ అనంతరం కార్యాలయం నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. రేవంత్‌రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించారు. కోర్టులు, జడ్జిలపై నమ్మకం ఉందని, న్యాయమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు. తప్పు చేయలేదు.. చేయబోను. తప్పు చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం అని కేటీఆర్ తెలిపారు.-మిగతా 2 లో




# 18న ఎపీకి అమిత్ షా రాక

రెండ్రోజుల పర్యటించనున్నట్లు వెల్లడి

**అమరావతి,**
ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ నెల 18వ తేదీన రాబోతున్నారని గురువారం బిజెపి ప్రకటించింది. ఈ పర్యటనలో భాగంగా అమిత్ షా 18వ తేదీ రాత్రి ఢిల్లీ నుంచి గన్నవరం -మిగతా 2 లో

# నీట్ యూజి పరీక్షలపై కీలక నిర్ణయం

- ఒకే రోజు.. ఒకే షిఫ్టులో పరీక్షల నిర్వహణ
- పెన్-పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటన




**న్యూఢిల్లీ,**
దేశవ్యాప్తంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ యూజీ పరీక్షలు నిర్వహణపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పెన్-పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటించింది. దేశమంతా ఒకే రోజు.. ఒకే షిఫ్టులో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. కేంద్ర విద్య, ఆరోగ్యశాఖల మధ్య సుదీర్ఘ సంప్రదింపుల -మిగతా 2 లో

# కేంద్రకేబినేట్ కీలక నిర్ణయాలు

- ఇస్రో మూడో లాంచ్‌ప్యాడ్ ఏర్పాటుకు ఆమోదం
- సుమారు 3985 కోట్ల ఖర్చుతో నిర్మాణం
- కేంద్రప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త
- 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినేట్ నిర్ణయం
- వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ,**
పరిశోధన రంగంలో దూసుకుపోతున్న ఇస్రోకు కేంద్రం అండగా నిలచింది. ఆర్థికంగా మరిన్ని పరిశోధనలు చేసేందుకు నిధులు కేటాయించింది. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. కేబినేట్‌లో -మిగతా 2 లో



# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్

12మంది మావోలు హతమైనట్లు ప్రకటన

**రాయపూర్,**
ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గురువారం ఛత్తీస్‌గఢ్‌లోని దక్షిణ బస్తర్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మరణించినట్లు పోలీసులు తెలిపారు. అంతకుముందు రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఐఈడీ పేలుడులో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. నక్సల్స్ -మిగతా 2 లో

# డాకింగ్ ప్రక్రియ విజయవంతం

(మొదటి తరువాయి)

ప్రకటించింది. ఇది చరిత్రాత్మక సందర్భమని ఇస్రో తన ట్వీట్‌లో వెల్లడించింది. సుమారు 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు రెండు శాటిలైట్లను తీసుకువచ్చేందుకు ఇస్రో పలు ప్రయత్నాలు చేపట్టింది. రెండు సార్లు డాకింగ్ ప్రాసెస్‌ను వాయిదా కూడా వేసింది. కానీ గురువారం ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించింది. డాకింగ్ స్టంట్‌లో సక్సెస్ కావడంతో.. ఆ ప్రక్రియను చేపట్టిన నాలుగవ దేశంగా ఇండియా నిలిచింది. భారత ప్రధాని మోదీ.. ఇస్రో టీమ్‌కు కంగ్రాట్స్ కూడా తెలిపారు. డిసెంబర్ 30వ తేదీన 220 కేజీల బరువున్న రెండు శాటిలైట్లను నింగిలోకి పంపింది ఇస్రో. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ఆ ఉపగ్రహాలు వెళ్లాయి. ఆ తర్వాత ఆ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసేందుకు ఇస్రో ప్రయత్నాలు చేపట్టింది. తొలుత జనవరి 7, ఆ తర్వాత జనవరి 9వ తేదీల్లో డాకింగ్ ప్రాసెస్‌కు ప్రయత్నించింది. కానీ రెండు ప్రయత్నాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంతకీ డాకింగ్ ఎలా చేస్తారో తెలుసుకుందాం. వేగంగా వెళ్తున్న రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను.. ఒకే కక్ష్యలో దగ్గరకు తీసుకువస్తారు. మాన్యువల్‌గా లేదా ఆటోమెటిక్‌గా ఆ ప్రక్రియను చేపడుతారు. ఆ తర్వాత రెండు ఉపగ్రహాలు లేదా స్పేస్‌క్రాఫ్ట్‌లు.. అంతరిక్షంలో ఒక్కటవుతాయి. ఆ అనుసంధాన ప్రక్రియను డాకింగ్ అని పిలుస్తారు. ఒకవేళ భారీ పేలోడ్లను నింగిలోకి ఒకేసారి మోసుకెళ్లలేని పక్షంలో.. వేర్వేరు పేలోడ్లతో వెళ్లిన ఉపగ్రహాలను, స్పేస్‌క్రాఫ్ట్‌లను నింగిలో డాకింగ్ చేస్తారు. 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా భావిస్తున్నది. 2040లోగా మనుషుల్ని చంద్రుడిపై పంపే యోచనలో కూడా ఉన్నది. అయితే ఆ లక్ష్యాలు నిజం కావాలంటే, వాటికి అనువైన వాస్తవ పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ఇస్రో ప్రయోగాలు చేపడుతున్నది. కీలకమైన టెక్నాలజీపై దృష్టి పెట్టింది. హెవీ రాకెట్ల ద్వారా మోసుకెళ్లే పేలోడ్లను .. అనుసంధానం చేయాలంటే డాకింగ్ ప్రక్రియ కీలకమైంది. అయితే ఆ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇస్రో ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలుస్తోంది. చంద్రయాన్4 ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి మీద నుంచి శ్యాంపిళ్లను తెచ్చేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే దానికి కూడా డాకింగ్ సామర్థ్యం అవసరం ఉంటుంది. శాటిలైట్లు అనుసంధానం అయిన తర్వాత ఒక్కటి అవుతాయి. వాటి మధ్య ఎలక్ట్రికల్ పవర్ షేర్ అవుతుంది. ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు రెండు శాటిలైట్లకు కమాండ్లు పంపిస్తారు. ఒకవేళ కమాండ్లు సక్సెస్ అయితే, ఆ తర్వాత స్పేస్‌క్రాఫ్ట్ అన్‌డాక్ అవుతుంది. రెండేళ్ల పాటు అంతరిక్ష పరిశోధనలు జరుగుతాయి. సాధారణంగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు రెగ్యులర్‌గా డాకింగ్ ఉంటుంది. ఆస్ట్రోనాట్లు వచ్చి వెళ్తున్న ప్రతిసారి.. స్పేస్ స్టేషన్‌తో స్పేస్‌క్రాఫ్ట్ అనుసంధానం జరుగుతూనే ఉంటుంది. డాకింగ్ టెక్నాలజీలో భారత్ తన సామర్థ్యాన్ని పెంచుకుంటే, భవిష్యత్తు ప్రయోగాలు మరింత సులువు కానున్నాయి. 1966లో అమెరికా తొలిసారి జెమిని8 స్పేస్‌క్రాఫ్ట్‌ను.. ఎజెనా స్పేస్‌క్రాఫ్ట్‌తో డాకింగ్ చేసింది. 1967లో కాస్మోస్ 186, కాస్మోస్ 188 స్పేస్‌క్రాఫ్ట్‌లను ఆటోమెటిక్ డాకింగ్ చేసింది. 2011లో టియాంగ్‌గాంగ్ స్పేస్ ల్యాబ్‌తో షెన్‌జౌ8 స్పేస్‌క్రాఫ్ట్‌ను చైనా విజయవంతంగా డాకింగ్ చేసింది.

# నటుడి సైఫ్ అలీ ఖాన్‌పై దాడి

(మొదటి తరువాయి)

గాయపడ్డారని అధికారులు తెలిపారు. సైఫ్ అలీఖాన్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. సైఫ్ అలీ ఖాన్ ముంబైలోని తన ఇంట్లో 11వ అంతస్తులో నిద్రిస్తుండగా అనుమానాస్పద శబ్దాలు రావడంతో అతనికి మేలుకువ వచ్చింది. ఓ వ్యక్తి ఇంట్లో దొంగతనానికి యత్నించగా సైఫ్ అతడిని పట్టుకోబోయాడు.. అయితే, ఆ దుండగుడు సైఫ్ నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఈ ఘటనలో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున 2.30 గంటల ప్రాంతంలో జరిగింది. సైఫ్ నుండి తప్పించుకునేందుకు ఆ ఆగంతకుడు సైఫ్‌పై ఆరుసార్లు కత్తితో పొడిచి అక్కడి నుంచి పారిపోయాడు. ఈ దాడిలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. అతడి కేకలు విన్న కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై హుటాహుటినా అతడిని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై బాంద్రా పోలీసులకు తెల్లవారుజామున 3 గంటలకు ఫిర్యాదు చేశారు. సైఫ్ అలీఖాన్‌ను బాంద్రా ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో పొడిచారని, తెల్లవారుజామున 3.30 గంటలకు ఆయనను ఆసుపత్రికి తీసుకువచ్చారని లీలావతి హాస్పిటల్ సిఓఓ డాక్టర్ నీరాజ్ తెలిపారు. సైఫ్ అలీఖాన్ ఆరు కత్తిపోట్లతో తీవ్రంగా గాయపడ్డారని..వాటిలో ఒకటి వెన్నెముకకు ప్రమాదకరంగా ఉందని తెలిపారు. న్యూరోసర్జన్ డాక్టర్ నితిన్ డాంగే, కాస్మెటిక్ సర్జన్ డాక్టర్ లీనా జైన్, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ నిషా గాంధీ నేతృత్వంలోని వైద్యుల బృందం సైఫ్ అలీఖాన్‌కు 2.5 గంటల పాటు న్యూరో సర్జరీ చేసింది. సైఫ్ ప్రస్తుతం ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని ఆసుపత్రి సిబ్బంది ధృవీకరించింది. నటుడు ప్రస్తుతం కోలుకుంటున్నారని, వైద్యులు అతని పురోగతిని పర్యవేక్షిస్తున్నారని సైఫ్ అలీ ఖాన్ బృందం ప్రకటన చేసింది. బాంద్రా పోలీస్ స్టేషన్‌లో ఆగంతకుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించాడని, దాడి జరిగిన సమయంలో కొందరు నటుడి కుటుంబ సభ్యులు కూడా ఇంట్లో ఉన్నారని పోలీసు అధికారి తెలిపారు. సైఫ్ అలీఖాన్ ఇంట్లో పనిచేస్తున్న ముగ్గురు అటెండర్లను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ముంబై క్రైమ్ బ్రాంచ్‌కు కేసు దర్యాప్తు బాధ్యతలు అప్పగించారు. నిందితుడి కోసం క్రైమ్ బ్రాంచ్ 7 బృందాలను ఏర్పాటు చేసింది. క్లూల కోసం ఓ బృందం సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తోంది. ముంబైలోని వివిధ ప్రాంతాలకు మూడు బృందాలు బయలుదేరాయి.నిందితుడి కోసం ముంబై నుంచి ఓ బృందం వెతుకుతుంది. గురువారం ఉదయం బాంద్రా (పశ్చిమ) లోని సైఫ్ ఇంటి బయట స్నిఫర్ డాగ్స్ కనిపించాయి. ముంబై పోలీసులు ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్ బృందం ఓ ప్రకటనలో 'మిస్టర్ సైఫ్ అలీఖాన్ నివాసంలో ఓ దుండగుడు చోరీకి ప్రయత్నించాడు. ఈ ఘటనలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మీడియా, అభిమానులు

# కేంద్రకేబినేట్ కీలక నిర్ణయాలు

(మొదటి తరువాయి)

తీసుకున్న నిర్ణయాన్ని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మూడవ లాంచ్‌ప్యాడ్ ద్వారా నెక్ట్స్ జనరేషన్ లాంచ్ వెహికిల్స్(ఎన్జీఎల్వీ)ను ప్రయోగించనున్నారు. ఎన్జీఎల్వీ రాకెట్లు భారీ శాటిలైట్లను కక్ష్యలోకి మోసుకెళ్లగలవని ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఢిల్లీలో ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. నాలుగేళ్లలో లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సుమారు 3985 కోట్ల ఖర్చుతో ఆ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. రోదసి ప్రయోగాలకు చెందిన మౌళిక సదుపాయాల కల్పనలో ఇదొక ముఖ్యమైన మైలురాయిగా మారనున్నట్లు ఆయన చెప్పారు. మొదటి, రెండవ లాంచ్‌ప్యాడ్లతో పోలిస్తే .. మూడవ లాంచ్‌ప్యాడ అధిక సామర్థ్యంతో ఉండనున్నట్లు చెప్పారు. ఇకపోతే ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం



తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని గురువారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్నది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. ఎనిమిదో వేతన సంఘం వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి. వేతనం సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో త్వరలోనే కమిషన్ చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నియమించనున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు, ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సంఘం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వచ్చే నెలలో కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర కేబినెట్ సమావేశమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

# నీట్ యూజి పరీక్షలపై కీలక నిర్ణయం

(మొదటి తరువాయి)

అనంతరం చివరకు ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపింది. 'నేషనల్ మెడికల్ కమిషన్ నిర్ణయం ప్రకారం.. నీట్ యూజీ పరీక్ష పెన్, పేపర్ పద్ధతిలో నిర్వహిస్తాం. ఒకేరోజు, ఒకే షిఫ్టులో ఈ పరీక్ష ఉంటుంది' అని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారి వెల్లడించారు. దేశంలో అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యే పరీక్షగా నీట్ యూజీ నిలుస్తోంది. 2024లో 24లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. జేఈఈ మెయిన్ తరహాలోనే ఈసారి (2025) కూడా నీట్ యూజీని ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని ఎన్‌టీఏ భావిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ ఛైర్మన్‌గా నియమించిన నిపుణుల కమిటీ సైతం ఆన్‌లైన్ విధానం (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ - అః÷)లో నీట్ నిర్వహించాలని సిఫారసు చేసింది. అయితే, తాజాగా కేంద్ర విద్య, ఆరోగ్యశాఖలు జరిపిన విస్తృత చర్చల్లో ఓఎంఆర్ పద్ధతికే మొగ్గుచూపుతూ నిర్ణయం తీసుకున్నారు.

# ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ బిజీ

(మొదటి తరువాయి)

చేయాలని భూపేందర్ యాదవ్‌ను సీఎం రేవంత్, మంత్రి కొండా సురేఖ కోరారు. దీనికి భూపేంద్ర యాదవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకి అవకాశాలు, భారీ పరిశ్రమలకు సంబంధించి ప్రోత్సాహకాల కోసం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని కోరినట్టు తెలుస్తోంది.కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఇకపోతే పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ బృందం విదేశాల్లో పర్యటించనుంది. ముందుగా సింగపూర్‌కి వెళ్తారు. మూడు రోజుల పాటు అక్కడ పర్యటిస్తారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి సంబంధించిన కోర్సులు, విధానాలపై అధ్యయనం చేస్తారు. తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కోసం సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకోనున్నారు. అలాగే సింగపూర్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌కి ఆ .. రివర్ ఫ్రంట్ అభివృద్ధి మోడల్‌ను అనుసరించేందుకు ప్రణాళికలు రూపొందించనున్నారు.

## లై డిటెక్టర్ పరీక్షలకు రేవంత్ రెడ్డి సిద్ధమా

(మొదటి తరువాయి)

'రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నాపై తప్పుడు కేసులు పెట్టారు. దర్యాప్తు సంస్థలు, విచారణ అధికారులపై ఉన్న గౌరవంతో ఏ తప్పు చేయకపోయినా ఏసీబీ, ఈడీ విచారణకు హాజరయ్యా. రెండు సంస్థలు కూడా ఒకే రకమైన ప్రశ్నలు తిప్పి తిప్పి అడిగారు. అన్నింటికీ సమాధానమిచ్చా. ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వస్తా.. ఎన్ని ప్రశ్నలు వేసినా సమాధానాలు చెబుతా. భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థను గౌరవిస్తా. విచారణకు పూర్తిగా సహకరిస్తానని అన్నారు. నాకు ఒక విషయంలో ఇబ్బందిగా ఉంది. ఇవాళ ఉదయం పేపర్‌లో చూశా. ఫార్ములా ఈ-రేస్ కేసు విచారణకు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లు ఖర్చువుతుందని తెలిసింది. అందుకే సీఎం రేవంత్‌రెడ్డికి ఒక మాట చెబుతున్నా. మీపై ఏసీబీ, ఈడీ కేసులున్నాయని.. నాపైనా పెట్టించారు. మీరు దొరికిపోయారు.. నేను నిజాయతీ గల వ్యక్తిని. కేసులన్నింటినీ ఎదుర్కొంటా. విచారణ పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయొద్దు. ఈ డబ్బుతో ఇంకొక 500 మంది రైతులకు రుణమాఫీ చేయొచ్చు. న్యాయమూర్తి, మీడియా ముందు లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? రాష్ట్ర ప్రజలందరూ చూస్తుండగానే విచారణ జరగాలి. ఇలా చేస్తే నిజాలు బయటకు వస్తాయి. ప్రజాధనం కూడా వృథా కాదు. కక్ష సాధింపు విచారణ మంచిది కాదు. త్వరలోనే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి. మళ్లీ విచారణకు రావాలని ఈడీ అధికారులు చెప్పలేదు. పిలిస్తే తప్పకుండా హాజరవుతా' అని కేటీఆర్ తెలిపారు.

# 18న ఎపీకి అమిత్ షా రాక

(మొదటి తరువాయి)



విమానాశ్రయానికి చేరుకోనున్నారు. ఆ రోజు రాత్రి ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అవుతారని.. అనంతరం విజయవాడలోని హోటల్లో బస చేయనున్నారు. 19వ తేదీన కృష్ణా జిల్లా, గన్నవరం సమీపంలో నిర్మించిన ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం ప్రాంగణాలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్

(మొదటి తరువాయి)



ప్రతిచోటా ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లో÷-లోజివ్ డివైజ్‌లను (ఐఈడీ) అమర్చారని, బీజాపూర్ నక్సల్స్ దాడి పిరికిపంద చర్య అని ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ అన్నారు. ఇటీవల చాలా మంది ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు లొంగిపోయారు. అలా లొంగిపోయిన వారికి ప్రభుత్వం ఉపాధి కల్పిస్తోంది. గతేడాది భారీగా ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ ఘటనల్లో అనేక మంది మావోయిస్టులు హతం అయ్యారు. ఇక కొత్త సంవత్సరంలో ఇది భారీ ఎన్‌కౌంటర్‌గా చెప్పొచ్చు

## తెలుగు పంచాంగం 17/1/2025, శుక్రవారం

సమయ సమాచారం
సూర్యోదయం: ఉదయం 6:50
సూర్యాస్తమయం: సాయంత్రం 6:00
తిథి
కృష్ణ పక్ష తృతీయ
ప్రారంభం: జనవరి 16 మధ్యాహ్నం 3:38
ముగింపు: జనవరి 17 సాయంత్రం 5:50
నక్షత్రం
అశ్వని
ప్రారంభం: జనవరి 16 సాయంత్రం 6:10
ముగింపు: జనవరి 17 రాత్రి 8:05
శుభ సమయాలు
అమృతకాలం: ఉదయం 9:10 నుండి 10:50 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00 నుండి 12:44 వరకు
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 10:56 నుండి 12:19 వరకు
యమగండం: మధ్యాహ్నం 3:06 నుండి 4:28 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 9:11 నుండి 9:52 వరకు
సాయంత్రం 4:00 నుండి 4:42 వరకు
వర్జ్యం: మధ్యాహ్నం 1:40 నుండి 3:15 వరకు
పండితుల సూచన
శుక్రవారం రోజున మహాలక్ష్మీ దేవి పూజకు విశేష ప్రాధాన్యత ఉంది. శ్రీ సుక్త పఠనం, కుంకుమార్చన, మరియు దీపారాధన చేయడం శుభప్రదం.

# షాద్ నగర్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న కలశాలను పరిశీలించిన ప్రొఫెసర్ హరగోపాల్..

-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి పరిశీలించిన ప్రొఫెసర్ హరగోపాల్ ,పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘువాచారి.

-కళాశాల నిర్మాణం పై హర్షం వ్యక్తం చేసినా ప్రొఫెసర్ హరగోపాల్..



షాద్ నగర్, జనవరి 16(నీలగిరి ఎక్స్ ప్రెస్): పేద విద్యార్థులకు చదువుకునేందుకు ఇంత పెద్ద ఎత్తున కలశాల నిర్మాణం చేపట్టడం హర్షించదగ్గ పరిణామం అని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం ఇంత పెద్ద ఎత్తున నిర్మించ తలపెట్టిన కార్యక్రమం నిరు పెద విద్యార్థులకు విద్యను అందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ చాలా మంచి కార్యక్రమం తీసుకున్నారని ఇలాంటి కలశాలలు నిర్మించడం వల్ల ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యను అందించినా వారిమి అవుతమని అన్నారు ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవ చారి కాంగ్రెస్ నేతలు ఉన్నారు..

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం





-అనాధ శవానికి అంతిమ యాత్ర నిర్వహించి మానవత్వం చాటుకున్న ఎర్రోళ్ల రాఘవేందర్

కద్తాల్, జనవరి 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్) కద్తాల్ పట్టణంలోని ప్రజా చౌక్ వద్ద అనాథ వృద్ధుడు పల్గాడం రాములు (80) గత కొన్ని సంవత్సరాలుగా నివసిస్తుండగా, నిన్న ఆయన అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ ఆయనకు అంతిమ సంస్కారాలు నిర్వహించి తన సామాజిక బాధ్యతను చాటుకున్నారు. అనాధ వృద్ధుడి జీవితం మరుగుదొడ్ల సమీపంలో ముగియడం స్థానికుల మనసులను కలిచివేసింది. ఈ పరిస్థితిని గమనించిన రాఘవేందర్, వెంటనే యువజన సంఘ సభ్యులతో కలిసి ఏర్పాట్లు చేసి, అన్ని ఆచారాలను పాటిస్తూ అంతిమ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కద్తాల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కేశని యాదయ్య, వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు సిలివేరు మాదవులు, బొల్ల జంగయ్య, మరియు ఇతర యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువకులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని సంఘీభావం తెలిపారు. "అనాథల కోసం ముందడుగు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. వారు కూడా మానవులే, మన సహాయం వారిని కొత్త ఆశలు పొందేలా చేస్తుంది," అని ఎర్రోళ్ల రాఘవేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన తన సంఘం తరపున గ్రామంలో ఇలాంటి వ్యక్తులకు ఆశ్రయం కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సంఘటన కద్తాల్ గ్రామస్తుల హృదయాలను తాకింది. ఇలాంటి సేవా కార్యక్రమాలు సామాజిక చైతన్యాన్ని పెంచుతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా సూదిని జైపాల్ రెడ్డి 83వ జయంతి వేడుకలు



ఆమనగల్లు, జనవరి 16(నీలగిరి ఎక్స్ ప్రెస్) ఆమనగల్లు పట్టణంలో కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత, విలువల వైతాళికులు, పాలమూరు ముద్దుబిడ్డ, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే దివంగత సూదిని జైపాల్ రెడ్డి 83వ జయంతి వేడుకలు మాజి జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా టిపిసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా ముదిరాజ్ హాజరయ్యారు. మండల అధ్యక్షులు తేల్గమల్ల జగన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ వస్పుల శ్రీశైలం, కండె రంగయ్య, బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ ఖలీల్, మాజీ ఎంపీపీ అనిత విజయ్, టౌన్ ప్రెసిడెంట్ వస్పుల మానయ్య, మాజీ మండల అధ్యక్షుడు మంగ్లీ రాములు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధనుంజయ్య కృష్ణ నాయక్, పెరుమండ్ల వెంకట్ రెడ్డి ఖాదర్, జంగారెడ్డి పల్లి ఖాదర్, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పర్వతాలు కాలే మల్లయ్య, రాగ్యా, శేఖర్ రెడ్డి, శ్రీధర్, గాజుల సురేష్, మైసయ్య, జలల్ మల్లేష్ నాయక్, కరీం, రహీం, శేఖర్ గౌడ్, విజయ్ రాథోడ్ నాజార్, మహేష్, కొప్పు సుదర్శన్, రామకృష్ణ, గోపాల్, శ్రీను, సురేష్, జగదీశ్, కొప్పు శ్రీశైలం, ఆనంద్ కుమార్, బద్ది వెంకటేష్, గౌస్ ఫరీద్, కొప్పు విజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాడ్గులలో ఘనంగా సూదిని జైపాల్ రెడ్డి 83వ జయంతి వేడుకలు



మాడ్గుల, జనవరి 16(నీలగిరి ఎక్స్ ప్రెస్) మాడ్గుల ముద్దుబిడ్డ, కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత దివంగత సూదిని జైపాల్ రెడ్డి 83వ జయంతి వేడుకలు గురువారం మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ సమీపంలోని దివంగత ఎస్.జె.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, సూదిని అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి, ఏఎమ్ సి మాజీ చైర్మన్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మాడుగుల మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఓం ప్రకాష్ రెడ్డి, హరిలాల్ నాయక్, ఎస్టి సెల్ అధ్యక్షులు మాడుగుల, డీలర్ రాజు, కుబ్య తండ మాజీ సర్పంచ్ బాషా నాయక్, రాజు నాయక్, విష్ణు నాయక్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.


# విగ్రహాల ఏర్పాటుకు ఒక లక్ష ముప్పై వేలు అందజేసిన

## - బట్టు శ్రీనివాస్ ముదిరాజ్



యాచారం జనవరి 16( నీలగిరి ఎక్స్ ప్రెస్) మాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేయనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్ జీవన్ రావ్ ల విగ్రహాల ఏర్పాటుకై విగ్రహాల దాత యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ రూ . 1.30 వేల (ఒక లక్ష రూపాయలు) అందజేశారు. విగ్రహాలను వెల్దండ నుండి యాచారం మండలం మాల్ కు ప్రతిష్టించడానికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో యాచారం మండలం మాజీ జెడ్పిటిసి సభ్యులు చిన్నోల్ల జంగమ్మ యాదయ్య, మాల్ మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్, యాచారం మండలం అధ్యక్షులు చిన్నోళ్ల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, గుడు గుంట్ల కృష్ణ, విగ్రహాల కమిటీ అధ్యక్షులు మందలింగం,మాజీ వార్డు సభ్యులు గడు గుంట్ల యాదయ్య, చిన్నోళ్ల వెంకటయ్య, చిన్నోళ్ల యాదయ్య, గుడు గుంట్ల రాములు,గడ్డ మీది మదార్, చిన్నోళ్ల గోపాల్, గడ్డమీది యాదయ్య, చిన్నోళ్ల మల్లయ్య, జంగిలి యాదయ్య, మస్కు ముత్యాలు, బోడ ముత్యాలు, తదితరులు ఉన్నారు.

# గోశాలలో గోవులకు గోసేవ చేసిన స్వచ్ఛంద సేవకుడు డా. నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్.



పాలమూరు జిల్లా16 (నీలగిరి ఎక్స్ ప్రెస్ ) కనుమ పండుగ సందర్భంగా పాలమూరు పట్టణం తిరుమలహిల్స్ లోని, శ్రీ త్రినేత్ర దశభుజా వీరాంజనేయస్వామి దేవస్థానం ఆవరణలో ఉన్న నంద గోకులం గోశాలలో గోవులకు.....కాసింత బెల్లంబిగాజర్బిక్యారట్బిఅరటిపండ్లుబినేతిభీరా మరియు టమోటా తో గోసేవ చేసుకున్న స్వచ్ఛంద సేవకుడు డా. నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ దేవస్థానంవద్ద వున్న గోశాలను రెండవసారి దర్శించుకోవడం జరిగినది. దేవాలయం చాలా బాగావుంది, ఆలయ ప్రాంగణం అద్భుతంగా ఉందని, చక్కటి ప్రదేశంలో ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరు తాము సంపాదించే సంపాదనలో కాసింత దానధర్మాలకు ఉపయోగించండి, అదిగూడ ముఖ్యమైన దినాలలో చెయ్యాలని కాకుండా ఎపుడు చేసిన పుణ్యం అనేది తప్పక వస్తుందని... ఈరోజు కనుమ పండుగ సందర్భంగా ప్రతిఒక్కరికి మంచి జరగాలని భగవంతుణ్ణి ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్ తో పాటు వెంకటయ్య, ఆనంద్ గౌడ్ మరియు గోశాల సభ్యులు ఆలయ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల క్యాలండర్ ఆవిష్కరణ



**పెబ్బేరు, జనవరి 16(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
పెబ్బేరు మండలం గుమ్మడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు గురువారం సమావేశమై ఈ ఏడాదికి సంబంధించిన క్యాలండర్ ను పాఠశాలలో ఆవిష్కరించారు. ఈనాటి కార్యక్రమానికి జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం సెక్రటరీ సూర చంద్ర శేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరవై అయిదు సంవత్సరాల కిందట ఇక్కడ ఉపాధ్యాయుడిగా పని చేసిన తనను పిలిచి క్యాలండర్ ను ఆవిషరింపజేయడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. వివిధ హెూదాలలో వృత్తులను చేపడుతూ స్వశక్తిపై జీవనం సాగించడం ఇతరులకు ఆదర్శప్రాయంగా ఉందని చంద్ర శేఖర్ వివరి%శీ%చారు.అనంతరం ఆయనను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్,విశ్రాంత గణిత శాస్త్ర ఉపాద్యాయులు రాములు యాదవ్,వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్,ఆనాటి విద్యార్థులు మహ్మద్,రాంరెడ్డి,కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తులు సరి చేసుకునేందుకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలి

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి, జనవరి 16(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులలో చిన్న చిన్న పొరపాటులు ఉన్నాయని వాటిని సరి చేసుకునేందుకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కోరారు.గురువారం మహబూబ్ నగర్ జిల్లాలో ప్రభుత్వ పథకాలపై సమన్వయ సమావేశం లో అన్ని జిల్లాల కలెక్టర్లతో అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో ఇన్చార్జి మంత్రులు దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీలు , వనపర్తి.ఎమ్మెల్యే మేఘారెడ్డిలు పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు,మరియు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై వాటి అమలు తీరుపై వారు అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులలో చిన్న చిన్న పొరపాటులు ఉన్నాయని వాటిని సరి చేసుకునేందుకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని, అప్పట్లో దరఖాస్తు చేసుకొని వారు ఎవరైనా ఉంటే వారికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించేలా చూడాలని ఆయన సూచించారు.

## వెల్దండలో ఆర్మీ డే వేడుకలు ఘనంగా నిర్వహణ

-సైనిక సంక్షేమ భవనానికి ఒక లక్ష ఇరవై వేల రూపాయల చెక్కు అందజేసిన వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మొట్ట వెంకటయ్య గౌడ్



**వెల్దండ(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
వెల్దండ మండల కేంద్రంలో ఆకృతి గార్డెన్ లో ఆర్మీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, వెల్దండ సైనిక సంక్షేమ భవనానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య ఒక లక్ష ఇరవై వేల రూపాయల చెక్కును సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు మట్ట చంద్రశేఖర్ కు అందజేశారు. అదేవిధంగా, సైనిక సంక్షేమం క్యాలెండర్ ను ప్రజా ప్రతినిధులు, సైనికులు మరియు మాజీ సైనికులు కలిసి విడుదల చేశారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ, ఆర్మీ సైనికుల సేవలు వెలకట్టలేవని, ఆర్మీ సైనికులు దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్నందున మనం భారతదేశంలో స్వేచ్ఛగా బ్రతుకుతున్నామని పేర్కొన్నారు. నిరంతరం సరిహద్దు వెంబడి సైనికులు కాపలా కాస్తుంటారని, వారి కృషి మరువలేనిదని అన్నారు. అదే విధంగా, కల్వకుర్తి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా యాభై వేల రూపాయల నగదును సైనిక సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మట్ట చంద్రశేఖర్ కు అందజేశారు. సైనిక సంక్షేమ సంఘం భవనానికి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మట్ట వెంకటయ్య చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సైనికులు మరియు మాజీ సైనికుల తల్లిదండ్రులు, వెల్దండ మండల ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చల్ల సురేందర్ రెడ్డి



**కడ్తాల్, జనవరి 16 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
కడ్తాల్ మండల పరిధిలోని చలం పల్లి గ్రామంలో సంక్రాంతి కనుమ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చలం పల్లి గ్రామ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చల్ల సురేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ రోజు ఫైనల్ మ్యాచ్ సందర్బంగా చల్ల సురేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రథమ బహుమతి అందజేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ క్రీడలు గ్రామస్థాయి నుండి అభివృద్ధి చెందినప్పుడే దేశంతో పోటీపడే మనస్తత్వం క్రీడాకారులకు కలుగుతుందని, గ్రామస్థాయిలో క్రీడాకారులను తయారు చేయడంలో పాఠశాల ఉపాధ్యాయులు ముఖ్య భూమిక పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ కడ్తాల మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్, మాజీ సర్పంచ్ నరేందర్, చల్ల వేణుగోపాల్ రెడ్డి, రాయకండి సుధాకర్, ప్రవీణ్ గౌడ్, బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీశైలం గౌడ్, గుర్కు ప్రవీణ్ గౌడ్, మాలే రమేష్ గౌడ్, చల్ల దామోదర్ రెడ్డి, గుర్కు శ్రీశైలం, నారాయణరెడ్డి, గుర్కు శివ, జై భీమ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండలో ఘనంగా శ్రీ శ్రీ ఇదమ్మా మాంధాత బ్రహ్మోత్సవాలు

-హాజరైన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్





**వెల్దండ, జనవరి 16 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని చెర్కూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని శ్రీ శ్రీ ఇదమ్మా మాంధాత బ్రహ్మోత్సవాల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి డాక్టర్ విజితారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం ఈదమ్మ మాంధాత మాతంగి జాతరను గ్రామ ప్రజలు బోనాలు, ముగ్గుల పోటీలు, సవరమ్మ బోనాలు తదితర కార్యక్రమాలతో ఘనంగా నిర్వహిస్తారు. ఈ జాతరకు జిల్లా నలుమూల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా, ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో చల్లగా ఉండాలని ప్రముఖులు కోరుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ పురుగుల నరసింహ, నిరంజన్, రైతు అధ్యక్షుడు భాస్కరరావు, వెల్దండ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి, బచ్చుల కూర శీను, మైసయ్య, లాలయ్య, భాష, ప్రసాద్, పోలే అశోక్, జంగయ్య, కొండల్, సందీప్, రామచంద్రయ్య, ప్రవీణ్, శేఖర్, గణేష్, దశరథ్, రవికుమార్, నరసింహ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## జైపాల్ రెడ్డి జీవితం దేశానికే స్ఫూర్తి దాయకం

-కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్




**హైదరాబాద్,జనవరి 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని స్ఫూర్తి స్థలం వద్ద మాజీ కేంద్ర మంత్రి సూదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన సమాధి వద్ద కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ నివాళులర్పించారు ఆయన చిత్రపటానికి పూలమాలల వేసి జైపాల్ రెడ్డి సేవలు మరువలేనివని చిరస్మరణీయం తెలిపారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాల్ లో లక్ష్మణ్ గుప్త నివాసంలో సంక్రాంతి వేడుకలు





**చింతపల్లి, జనవరి 16 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
చింతపల్లి మండలం మాల్ లో వూరే యాదయ్య గుప్త , కుమారుడు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉప అధ్యక్షులు వూరే లక్ష్మణ్ గుప్త నివాసంలో సంక్రాంతి వేడుకలు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం తన నివాసంలో కుటుంబ సభ్యుల మధ్య సంక్రాంతి వేడుకలను లక్ష్మణ్ గుప్త జరుపుకున్నారు. రాష్ట్ర ప్రజలు, రైతాంగం పాడిపంటలు, సిరి సంపదలు, సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరుకున్నారు. ఈ సంక్రాంతి మీ జీవితంలో కొత్త ఆరంభాలు, శుభాలను తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. సంక్రాంతి పండుగ శభాకాంక్షలు తెలిపారు.



సంక్రాంతి సంబరాల్లో భాగంగా పతంగులు ఎగురవేస్తున్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి

## జైపాల్ రెడ్డికి నిరంజన్ రెడ్డి నివాళ్లు



**వనపర్తి, జనవరి 16(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
కేంద్ర మాజీ మంత్రి ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత పాలమూరుముద్దు బిడ్డ సూదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయనకు ఘన నివాళులర్పించారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని ఆయన సమాధి వద్దకు వెళ్లి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి నిష్కలంక రాజకీయ నాయకుడని తన రాజకీయ జీవితం అంతా ఉత్తమైన విలువలతో బ్రతికారని,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. దేశ రాజకీయాల్లో ఆయనది చిరస్మరణీయ స్థానమని అయన కొనియాడారు.

## ఆమనగల్లు మున్సిపాలిటీ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం



**ఆమనగల్లు, జనవరి 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగిళ్ళ శంకర్ స్మారక ఆమనగల్లు మున్సిపాలిటీ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిశాయి. ఈ టోర్నమెంట్ లో విజేతగా ఉదయనగర్ టీం, రన్నర్ అప్ గా 11 ఫైటర్స్ జట్టు నిలిచాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమనగల్లు పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ హాజరై ట్రోఫీ మరియు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ళ జగన్, ఒగ్గు మహేష్, మంగ్లీ రాములు, కొమ్ము ప్రసాద్, ఆర్గనైజేషన్ సభ్యులు టిల్లు యాదవ్, ప్రవీణ్ యాదవ్, రాఘవేంద్ర, బంటి యాదవ్, శివ సూర్య, శ్రీధర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# వెల్దండలో కేపీఎల్ క్రికెట్ పోటీలు విజయవంతం




**వెల్దండ, జనవరి 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా నిర్వహించిన కేపీఎల్ క్రికెట్ పోటీల్లో జైశ్రీరామ్ యూత్ జట్టు ఉత్తమ ప్రతిభ కనబరిచి, మొదటి బహుమతి సాధించింది. స్పాన్సర్ జూలూరి బాలస్వామిరూ, జైశ్రీరామ్ యూత్ జట్టుకు ?8,000 నగదు మరియు షిల్డ్ అందజేశారు. ద్వితీయ బహుమతి వీ కింగ్స్ జట్టుకు ?5,000 నగదు మరియు షిల్డ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రాజు, దశరథం యాదవ్, బలరాం యాదవ్, వెంకట్ నారాయణ, సక్రు నాయక్, జంగయ్య, పరమేష్ మాదిగ, అర్జున్, నిర్వాహకులు చందు, శివ, రవి యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహాకుంభమేళా రాత్రి వేళ.. ఇలా

**ప్రయాగ్ రాజ్, జనవరి 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**



మహాకుంభమేళా పండుగ సందర్భంగా పగలంతా భక్తులతో నిండిపోయిన ప్రయాగ్ రాజ్ రాత్రిపూట విద్యుత్ కాంతుల్లో మెరిసిపోతోంది. రంగు రంగుల బల్బుల వెలుగుల్లో త్రివేణీ సంగమం భువిపై వెలసిన స్వర్గంలా కనిపిస్తోంది. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. భక్తులందరూ కాంతి వెలుగుల్లో రమణీయంగా ఉన్న ఈ దృశ్యాలను ప్రశంసిస్తూ, "త్రివేణీ సంగమం అనేది నిజంగానే స్వర్గం లాంటిదే" అని పలువురు కామెంట్లు చేస్తున్నారు. మహాకుంభమేళాకు మూడురోజుల్లోనే 6 కోట్ల మందికి పైగా హాజరైనట్లు సమాచారం. ఈ మేళా అందమైన కాంతి విరాజనంతో రాత్రి వేళల్లో ఒక అందమైన ప్రకాశవంతమైన దృశ్యంగా నిలుస్తోంది.

# మార్కెట్ యార్డ్ ను సందర్శించిన కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశినేని పండితు రావు



**కల్వకుర్తి, జనవరి 16 నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కల్వకుర్తి పట్టణ పరిధిలో కల్వకుర్తి మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ దేశినేని పండిత్ రావు గురువారం సాయంత్రం కల్వకుర్తి మార్కెట్ యార్డులో రైతులు తెచ్చిన వేరుశనగను సందర్శించారు. ఈ సందర్భంగా, తూకంలో అవకతవకలు జరగకుండా రైతులకు మేలు కలిగించే విధంగా వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు. వ్యాపారస్తులు తూకంలో అవకతవకలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని దేశినేని పండిత్ రావు భరోసా కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని, రైతుల సంక్షేమ పథకాలు మరియు గిట్టుబాటు ధర కల్పించడంలో కల్వకుర్తి మార్కెటింగ్ కమిటీ కూడా భాగస్వామ్యమని వివరించారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తులకు బాసటగా నిలిచిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**కల్వకుర్తి, జనవరి 16 నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కల్వకుర్తి మండల పరిధిలో తోటపల్లి గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన నాగమ్మ, మహేష్, మరియు బంగారయ్య నిన్న సాయంత్రం రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మరణించారు. ఈ విషాద సంఘటనపై ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాదానికి కారణమైన కారు ఓనరు ఈరోజు కూడా స్పందించకపోవడంతో, న్యాయం కోసం ఎమ్మార్పీఎస్ ఈరోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మహబూబ్నగర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు చనిపోవడం పై ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా, ప్రమాద బాధితుల కుటుంబాలకు సత్వర న్యాయం అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# సూదిని జైపాల్ రెడ్డికి ఘన నివాళి



**ఆమనగల్లు, జనవరి 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ప్రత్యేక తెలంగాణ సాకారంలో కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్, దివంగత మహానేత సూదిని జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు కొనియాడారు. జైపాల్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ లో గల స్ఫూర్తి స్థల్ వద్ద గుర్రం కేశవులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణలో సాధారణ పల్లె నుంచి ఢిల్లీ దాకా ఆయన ప్రస్థానంలో నైతిక విలువలకు కట్టుబడి ఉన్నారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో మరియు పార్లమెంటు ఉభయ సభల్లో బలమైన గళం వినిపించారని కేశవులు పేర్కొన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తిని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోకూడదని, ఆయన ఆశయాలు మరియు ఆకాంక్షలను ముందుకు తీసుకు పోవడంలో ప్రతి ఒక్కరూ పాటుపడాలని గుర్రం కేశవులు విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**లింగాల, జనవరి 16 (నీలగిరి ఎక్స్ప్రెస్)**

లింగాల మండల కేంద్రంలోని దారూర్ గ్రామానికి చెందిన గుర్రాల బోజ్జయ్య (52) రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అదే గ్రామానికి చెందిన వీరపాగ రేణుకను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని ఇంటికి వెళ్తుండగా, లింగాల శివారులో వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. 108 అంబులెన్స్ ద్వారా నాగర్ కర్నూల్ జిల్లా ఏరియా హాస్పిటల్ కు తరలించగా, బోజ్జయ్య అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ విషయంపై బోజ్జయ్య కుమారుడు శ్రీశైలం పోలీసులకు ఫిర్యాదు అందించాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

# గ్రామీణ క్రీడా యువత జాతీయ స్థాయిలో ఎదగాలి

-మేడిపల్లి నక్కర్తలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్ ప్రీమియర్ లీగ్ సీసన్ -4

-క్రీడల్లో గెలుపు, ఓటమి సహజం

-చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

-హైదరాబాద్ గ్రీన్ ఫార్మ సిటీ సీఐ లిక్కి కృష్ణంరాజు

**యాచారం జనవరి 16(నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :**

గ్రామీణ క్రీడా యువత జాతీయస్థాయిలో ఎదిగి దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ సీఐ లిక్కి కృష్ణంరాజు అన్నారు. బుధవారం యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్తలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని దాతల సాయంతో నిర్వహిస్తున్న ఎంఎన్ఎల్ పి సీజన్-4 క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. మేడిపల్లి నక్కర్త ప్రీమియం లీగ్ లో గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. ఈ టోర్నమెంటులో దాత మాజీ సర్పంచ్ పాశ్చ భాష క్రికెట్ టీం డేర్ డెవిల్స్, గెలుపొందగా, మాజీ సర్పంచ్ ఎరుకలి బాలరాజ్ క్రికెట్ టీం నైట్ రైడర్స్, రన్నరఫ్ గా నిలిచింది. అనంతరం గెలుపొందిన టీంకు సీఐ బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు, ఓటమిని సమానంగా స్వీకరించాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిస కావద్దని సూచించారు. క్రీడలతో మనసు దృఢత్వం పెరిగి గెలుపునకు నాందిగా నిలుస్తుందని తెలిపారు. ఊరు ఊరంతా గ్రామీణ క్రీడలను వీక్షించడం అభినందించాల్సిన విషయమని చెప్పారు. సన్మార్గంలో నడిచే యువతకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. క్రీడా ఉత్సవాలకు ఆర్థిక సాయం అందించిన దాతలను సీఐ అభినందించినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో S i తేజం రెడ్డి, S i రూప శ్రీ పాల్గొన్నారు.. క్రీడలకు సహకరించిన వారిలో మాజీ సర్పంచులు ఎరుకలి బాలరాజ్, పాశ్చ భాష, చిగురంతా శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లు ముంత జంగయ్య, మోటే శ్రీశైలం. గ్రామస్తులు ఆడాల గణేష్, బుస్సు జంగారెడ్డి, జాల నాగరాజు, ముచ్చర్ల సురేష్ ఉన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కలకొండ బీరప్ప , అలంపల్లి నరసింహ , టోర్నమెంట్ నిర్వాహకులు దెందీ మధుకర్ రెడ్డి , వడ్డేమోని నరేష్ తో పాటు క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.




# కులమతాలకతీతంగా జరిపే పండుగే సంక్రాంతి

-రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల

-బుధవారం రాత్రి కొత్వాల ఇంటి వద్ద సంక్రాంతి వేడుకలు

**/ఖమ్మం జిల్లా బ్యూరో(నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :**

పాత పాల్వంచలోని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఇంటి వద్ద పాల్వంచ ప్రజలు సంక్రాంతి సంబురాలు జరిపారు.భోగి,మకర సంక్రాంతి,కనుమ పండుగల సందర్భంగా బుధవారం అర్ధరాత్రి కొత్వాల ఇంటి వద్ద కనుమ వేడుకలు నిర్వహించారు.స్వీట్లు పంచి,బాణాసంచా కాల్చారు.ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నాయకులు ఎండి మస్తాన్ ఖురేషి



ఆధ్వర్యంలో కొత్వాల ను శాలువా,పులా దండలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపి, మత సామరస్యాన్ని చాటారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మైనారిటీ నాయకులు మతాలకతీతంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి, వేడుకల్లో పాల్గొనడం మత సామరస్యాన్ని చాటుతుందన్నారు.సంక్రాంతి పండుగ ప్రజలందరినీ భోగభాగ్యాలతో,కొత్త వెలుగులు నింపాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమాల్లో ముస్లిం మైనారిటీ నాయకులు ఎండి అఖీమ్ ఖురేషి,ఎండి నాయక్ ఖురేషి,ఎండి అబ్దుల్ నబీ,ఎం డి.సాజిత్, కుక్కలా రవి,జస్వంత్,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్

-అంతిరెడ్డిగూడెం లో రేషన్ కార్డులేని నిరుపేద మహిళలతో మాట్లాడిన వీర్లపల్లి శంకర్.



షాద్ నగర్, జనవరి 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)

అర్హులందరికీ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అందిస్తున్న ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పటిష్ట కార్యాచరణ తో ముందుకు సాగాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. గురువారం నందిగామ మండలం అంతిరెడ్డి గూడ గ్రామంలో రేషన్ కార్డులు లేని 11 మంది నిరుపేదల ఇళ్లకు వెళ్లి ఆకస్మిక సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ఎంపీడీవో సుమతి, ఎంపీఓ తేజ సింగ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి చక్రధర్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ సి నరసింహులు, నాయకులు కావలి కృష్ణ, దేపల్లె శంకరయ్య గౌడ్, తుమ్మల నరసింహులు యాదవ్, మల్లేష్ గౌడ్, యాదయ్య గౌడ్, చిందం నరసింహులు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కొండారెడ్డిపల్లిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

-పాల్గొన్న వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, ఎనుముల కృష్ణారెడ్డి



వంగూర్, జనవరి 16 (నీలగిరి ఎక్స్ప్రెస్)

వంగూరు మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈదమ్మ దేవాలయం చుట్టూ బండ్ల బోనాలు, డీజే పాటలతో ప్రజలు భక్తి శ్రద్దలతో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా తెలంగాణ వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మరియు తెలంగాణ ముఖ్యమంత్రి సోదరులు ఎనుముల కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఎనుముల కృష్ణారెడ్డి మాట్లాడుతూ, కొండారెడ్డిపల్లి గ్రామానికి ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇక్కడి యువకులు రాష్ట్రవ్యాప్తంగా ప్రజాధరణ పొందారని అన్నారు. ఎడ్ల బండ్లను గౌరవించడం, వ్యవసాయం, ఆవులు గేదలు, పాల ఉత్పత్తి మరియు ప్రకృతిని కాపాడుకోవడం ముఖ్యమని ఆయన వివరించారు. ఆటోలు, కార్లు, బైకులు గుడి చుట్టూ తిప్పుకొని పూజ చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేమారెడ్డి, బొజ్జ కృష్ణారెడ్డి, లాలూ యాదవ్, సతీష్ రెడ్డి, రాములు యాదవ్, మాజీ సర్పంచ్ పర్వతాలు, గ్రామ నాయకులు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మిసెస్ ఇండియా తెలంగాణ రన్నర్ అప్ గా సూదిని సుష్మారెడ్డి

హైదరాబాద్, జనవరి 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)




2025 సంవత్సరానికి గాను నిర్వహించిన మిసెస్ ఇండియా పోటీలలో రాచూరు గ్రామానికి చెందిన సూదిని సుష్మారెడ్డి రన్నర్ అప్ గా నిలిచారు. తెలంగాణను ప్రతినిధి చేస్తూ ఆమె మిసెస్ ఇండియా తెలంగాణ కిరీటాన్ని గెలుచుకుని, మోస్ట్ పాపులర్ మరియు మోస్ట్ డెలిగేట్ టైటిల్స్‌ను సొంతం చేసుకున్నారు. అందం, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వం కలగలసిన ప్రతిభతో సుష్మారెడ్డి ఈ విజయం సాధించి, తన గ్రామానికి మరియు రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన ఆమె దేశవ్యాప్త పోటీలలో నిలిచి మిసెస్ ఇండియా టైటిల్ లో రన్నర్ అప్ గా నిలవడం ఆమెకు విశేష గౌరవం తెచ్చిపెట్టింది. ఈ విజయం నాకు ఎన్నో ఆత్మవిశ్వాసం ఇవ్వడమే కాకుండా మహిళల సాధికారతకు ప్రేరణగా నిలుస్తుందని భావిస్తున్నాను. గ్రామ స్థాయి నుంచి ఇలా పెద్ద స్థాయికి రావడం నా జీవితంలో ఒక పెద్ద మైలురాయి అని సుష్మారెడ్డి అన్నారు. అందం కేవలం రూపం కాదు, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నిరంతర శ్రమతో ఎవరైనా విజయం సాధించవచ్చు అని సుష్మారెడ్డి తన విజయాన్ని సంతృప్తిగా అభివర్ణించారు

# పడకేసిన పల్లె ప్రగతి

# - స్పెషల్ ఆఫీసర్ల పాలనలో అంధకారం

- గ్రామాలపై పర్యవేక్షణ లేక ప్రభుత్వ లక్ష్యాలకు విఘాతం
- క్షేత్రస్థాయిలో పర్యటనల పై ముఖ్యమంత్రి ఆదేశాలపై అధికారులు నిర్లక్ష్యం?
- చెత్త గుట్టలతో అందం మసకబారిన పల్లె వీధులు
- నిధుల కొరత, నిర్లక్ష్యంతో పడకేసిన పల్లె ప్రకృతి వనాలు



హైదరాబాద్, జనవరి 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)

తెలంగాణ పల్లె ప్రగతి కార్యక్రమం, గ్రామాల సౌందర్యం మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రతీకగా ప్రారంభమైంది. కానీ, ఈ పథకం ప్రస్తుతం నిర్లక్ష్యం బారిన పడుతోంది. సర్పంచుల పదవీకాలం ముగియడంతో, స్పెషల్ ఆఫీసర్ల పాలనలో గ్రామాల పరిస్థితి మరింత దిగజారింది. ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తేవడమే పల్లె ప్రగతి ఉద్దేశం. కానీ స్పెషల్ ఆఫీసర్ల నిర్లక్ష్యం కారణంగా వీధి లైట్లు పనిచేయడం మానేశాయి, రాత్రివేళల్లో పల్లె ప్రజలు భయంతో జీవిస్తున్నారు. చెత్త చెదరంతో వీధులు నిండిపోయాయి, శుభ్రత దృష్టికోణంలో గ్రామాలు వెనుకబడి పోతున్నాయి. రహదారుల ఇరువైపులా ఉన్న చెట్లు ప్రమాదకరంగా మారినా, వాటిని తొలగించడంలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. ముఖ్యమంత్రి కలెక్టర్లు మరియు ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామాల సమస్యలను పరిశీలించాలి అని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, కొన్ని ప్రాంతాల్లో అధికారులు ఆ ఆదేశాలను పట్టించుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో పల్లె ప్రగతి పూర్తిగా నిలిచిపోయింది. గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ, “మా సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదు. లైట్లు పనికి రాక, రోడ్లపై చెత్త పేరుకుపోయినా ఎవరూ స్పందించడం లేదు,” అని వారు పేర్కొన్నారు. సర్పంచుల హయాంలో పల్లె ప్రగతి పథకం వేగంగా ముందుకు సాగినా, స్పెషల్ ఆఫీసర్ల పాలనలో పనులు పూర్తిగా ఆగిపోయాయి. సమర్థమైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రభుత్వ లక్ష్యాలు నీరుగారిపోతున్నాయి. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పూర్తిగా లేమిలో ఉంది. పల్లె ప్రకృతి వనాలు పిచ్చిమొక్కలతో నిండిపోయాయి. క్రీడా ప్రాంగణాలు నిర్మాణానికి నిధులు లేక నిలిచిపోయాయి. ఇప్పటి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, పల్లె ప్రజల సంక్షేమం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలి. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను పునరుద్ధరించి, ప్రభుత్వం నిధులను తక్షణమే విడుదల చేసి, పనుల్లో నిర్లక్ష్యం చూపిన అధికారులపై చర్యలు తీసుకోవడం అవసరం. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం తమ కర్తవ్యాలను పక్కాగా నిర్వహించడం చాలా ముఖ్యమని గుర్తు చేస్తున్నారు.

# భారత్‌లో భారీగా పెరిగిన ఇంటర్నెట్ వాడకం

-యూజర్ల సంఖ్య 90 కోట్లను దాటుతుందని అంచనా

న్యూఢిల్లీ,జనవరి 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)

భారతదేశంలో రికార్డు స్థాయిలో ఇంటర్నెట్ యూజర్లు పెరుగుతున్నారు. 2025 నాటికి దేశంలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 90 కోట్లను దాటుతుందని గురువారం ఒక నివేదిక వెల్లడించింది. డిజిటల్ కంటెంట్ కోసం దేశంలోని ప్రాంతీయ భాషల వినియోగం పెరుగుతుండటం ఇంటర్నెట్ యూజర్ల పెరుగుదలకు కారణంగా ఉందని చెప్పింది. ఇండియాలో 2024 నాటికి ఈ సంఖ్య 88.6 కోట్లకు చేరుకుంది. గత ఏడాదితో పోలిస్తే 8 శాతం బలమైన వృద్ధిని సూచిస్తుంది. ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ,మరియు కాంటార్ నివేదిక ప్రకారం, 488 మిలియన్ల వినియోగదారులతో గ్రామీణ భారతదేశం ఈ వృద్ధికి నాయకత్వం వహిస్తుంది. మొత్తం ఇంటర్నెట్ యూజర్లలో గ్రామీణ వినియోగదారులు 55 శాతం వాటాని కలిగి ఉన్నారు.



దాదాపుగా అందరు యూజర్లు, అంటే 98 శాతం మంది భారతీయ భాషల్లో కంటెంట్‌ని యాక్సెస్ చేశారు. తమిళం, తెలుగు, మలయాళం వంటి భాషల్లో విస్తృతమైన కంటెంట్ ఉండటం కారణంగా అత్యంత ప్రజాదరణ లభిస్తోంది.పట్టణ ఇంటర్నెట్ యూజర్లలో సగానికి పైగా అంటే, 57 శాతం మంది ప్రాంతీయ భాషల్లో కంటెంట్‌ని ఇష్టపడుతున్నారు. ఇది అన్ని ప్లాట్‌ఫారమ్స్‌లో స్థానిక భాష కంటెంట్‌కి పెరుగుతున్న డిమాండ్‌ని చూపిస్తోందని నివేదిక పేర్కొంది. గతేడాది నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గేమ్ ఛేంజర్‌గా మారింది. ప్రతీ 10 మంది ఇంటర్నెట్ యూజర్లలో 9 మంది ఏఐ ఎంబెడెడ్ కలిగిన యాప్స్‌ని వాడుతున్నారు. భారతదేశంలో జెండర్ గ్యాప్ కూడా తగ్గుతోందని, మొత్తం ఇంటర్నెట్ యూజర్లలో 47 శాతం మంది మహిళలు ఉన్నారు. ఓటీటీ వీడియో, మ్యూజిక్ స్ట్రీమింగ్, ఆన్‌లైన్ కమ్యూనికేషన్, సోషల్ మీడియా వినియోగం వంటి కార్యకలాపాలతో గ్రామీణ భారతం ఆధిపత్యం చెలాయిస్తోంది. ఈ వర్గాలు పట్టణ వినియోగదారుల్ని మించిపోయారు. 2023 మరియు 2024 మధ్య 54 శాతం పెరిగిన స్మార్ట్ టీవీలు మరియు స్మార్ట్ స్పీకర్లు వంటి సాంప్రదాయేతర పరికరాల స్వీకరణలో అర్బన్ ఇండియా ముందుంది. ఇదే సమయంలో పట్టణ, గ్రామీణ జనాభాలో ఇంటర్నెట్ యాక్సెస్ చేయడానికి మొబైల్ ఫోన్స్ అనేవి ప్రాథమిక మార్గంగా ఉన్నాయని నివేదిక పేర్కొంది.

# ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్

-సుప్రీంను ఆశ్రయించిన బిఆర్ఎస్

న్యూఢిల్లీ,జనవరి 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు చేసింది. 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసిన 9 నెలలు అవుతున్నా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, డాక్టర్ సంజయ్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చి 6 నెలలైనా ఇప్పటికీ స్పీకర్ చర్యలకు ఉపక్రమించలేదని కోర్టుకు బీఆర్ఎస్ తెలిపింది. కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ పేర్కొంది. గతంలో కేశం మేఘా చంద్ర కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోర్టును బీఆర్ఎస్ కోరింది. పార్టీల ఫిర్యాదులపై స్పీకర్ మూడు



నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘా చంద్ర కేసులో తీర్పు వచ్చిందని గుర్తు చేసింది. మేఘా చంద్ర కేసు తీర్పుకు అనుగుణంగా స్పీకర్ నిర్ణయం తీసుకోవట్లేదని బీఆర్ఎస్ తెలిపింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలివ్వాలని బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది.కారు గుర్తుపై గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పది మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి 9 నెలలవుతున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్ దాఖలు చేసింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. ఇదిలావుంటే బిఆర్ఎస్ నేత హరీష్ రావు హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారు. ఈ పిటిషన్ దాఖలు చేయడమే గాకుండా కెటిఆర్ విసయంలో లీగల్‌గా చర్చించేందుకే అని తెలుస్తోంది.